**౬వ పాఠం** **ఏప్రిల్ ౩౦-మే ౬**

# అబ్రహాము యొక్క మూలములు

**సబ్బాతు మధ్యాహ్నము** **ఏప్రిల్ 30**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 12; యెష 48:20; 36:6,9; యిర్మీయా 2:18; ఆది 13:14; హెబ్రీ 7:10.**

**కంఠతవచనం: "అబ్రహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్ళవలెనో అది ఎరుగక బయలువెళ్ళెను" (హెబ్రీ 11:8).**

మనమిప్పుడు ఆదికాండము గ్రంథము యొక్క మధ్య భాగమునకు చేరితిమి. ఈ గ్రంథము యొక్క మధ్య భాగము (ఆది 12-22)లో దేవుడు అబ్రహామునకు "వెళ్ళుము" (లెఖ్‌లెఖా) అని ఇచ్చిన మొదటి పిలుపును బట్టి (ఆది 12:1) ఆయన చేసిన ప్రయాణము యొక్క వివరణములను చూడగలము. అబ్రహాము ఇప్పుడు తన గతమును విడిచి "వెళ్ళుము" అని దేవుడిచ్చిన రెండవ పిలుపునుబట్టి తన భవిష్యత్తును (తన కుమారుని రూపములో) విడిచి పెట్టుటకు సిద్దపడుచున్నాడు. ఆవిధముగా అబ్రహాము ఎల్లప్పుడు దేశాంతరమునకు పోవు వ్యక్తిగా నిలిచిపోయాడు. అందువలన అబ్రహామును ఒక "పరదేశిగా" ఉన్న వ్యక్తి అని కూడా పిలువబడినాడు (ఆది 17:8).

అబ్రహాము తన ప్రయాణమంతటిలో అనిశ్చయముగా ఏమియు లేకుండా తన గతములోని అన్ని విషయాలను పోగొట్టుకొని మరియు భవిష్యత్తు అనేది ఏమియు రాకుండా, ఏమియు చూడలేని స్థితిలో తిరుగుచున్నాడు. దేవుడు పిలిచిన రెండు పిలుపుల మధ్య కాలములో అబ్రహాము చేసిన ప్రయాణమంతటిలోను, తన విశ్వాసమును కోల్పోలేదు లేక బలహీనపడని స్థితిలో అతడు "అబ్రహామా భయపడకు" (ఆది 15:1) అని దేవుడు మాట్లాడగా అతనికి వినిపించినది. దేవుని యొక్క ఈ మాటలను అబ్రహాము యొక్క యాత్రలో మూడు విభాగములుగా మనము 6వ, 7వ మరియు 8వ సబ్బాతు బడి పాఠములో అధ్యయనము చేయబోవుచున్నాము.

అబ్రహాము విశ్వాసము ఒక ఉదాహరణగా (ఆది 15:6) మరియు అతను హీబ్రూ లేఖనములలో విశ్వాసము గల మానవుడు (నెహెమ్యా 9:7,8) అని పిలువబడినవాడు. నూతన నిబంధన గ్రంథములో పేర్కొనబడిన పాతనిబంధన గ్రంథములోని వ్యక్తులలో ఎక్కువసార్లు ఎన్నుకొని వ్రాయబడిన వ్యక్తి అబ్రహాము. ఎందువలన అబ్రహామును ప్రత్యేకముగా నూతన నిబంధనలో పేర్కొనబడెనో ఈ వారము మనము తెలుసుకొనబోవుచున్నాము.

– మే 7, సబ్బాతుదినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

ఆదివారం మే 1

## అబ్రాము యొక్క ప్రయాణము

**ఆది 12:1-9 చదువుడి. అబ్రాము తనకుటుంబమును తన దేశమును విడిచి వెళ్ళిపొమ్మని దేవుడెందుకు పిలిపించెను? అబ్రహాము ఎట్లు స్పందించాడు?**

.......................................................................................................

బైబిలులో వ్రాయబడిన ప్రకారము "అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్య ఒక నిబంధనను జ్ఞాపకము చేసుకొందును. గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్ళురావు (ఆది 9:15-17) అని తిరిగి హామీనిచ్చుటకు జల ప్రళయము తరువాత దేవుడు నోవహుతో చివరిసారిగా మాట్లాడినట్లు చూస్తున్నాము. నోవహుతో చేసిన అప్పటి వాగ్దానము ఇప్పుడు మరల అబ్రాముతో నూతనముగా మాట్లాడి దేవుడు ఈ రెండింటి మధ్య సంబంధమును కలుగజేసెను. అబ్రాము ద్వారా భూమి మీద ఉన్న సమస్త దేశములు ఆశీర్వదింపబడునని పలికెను.

గడచిపోయిన కాలమును విడిచి పెట్టుట ద్వారా ఆ ప్రవచనము యొక్క నెరవేర్పు ఆరంభమగును. అబ్రామునకు పరిచయమైన అన్ని విషయాలను, తన కుటుంబమును, తన దేశమును మరియు తనలో కొంత భాగముతో సహా తన వెనుక విడిచి పెట్టి వేసెను. "వెళ్ళుము" అనే మాట 7సార్లు ఈ సందర్భముగా వాడుట ద్వారా దానిలో ఉన్న లోతైన భావము ప్రతిబింబింపచేయుచున్నది. బబులోను అనబడే కల్దీయుల దేశములో "ఊరు" అనే ప్రాంతమును మొదటగా విడిచిపెట్టవలసియున్నది (ఆది 11:31; యెష 13:19) బైబిలు ప్రవక్తలకు సంబంధించి "బబులోను విడిచిరండి" అనే పిలుపునకు చాలా చరిత్ర ఉన్నది (యెష 48:20; ప్రక 18:4).

అబ్రాము తన ఊరును వదలి వెళ్ళిపోవడము తన కుటుంబములో కొంత కలవరమును రేపినది. అబ్రాము తన వారసత్వమును వదలి పెట్టవలసియున్నది. మరియు తన పూర్వీకుల నుండి సంపాదించుకొనిన సంపాదనను, నేర్చుకున్న అనేక విషయాలను, విద్యను పలుకుబడిని వాటన్నిటిని వదిలి పెట్టి వెళ్ళవలెను.

అయితే దేవుని యొక్క పిలుపులో ఇంకా ఎన్నో అధికమైన విషయాలు ఇమిడియున్నవి. హెబ్రీ పదము "లెఖ్‌లెఖా" వెళ్ళుము. అక్షరార్ధముగా తర్జుమా చేసిన యెడల "నీమట్టుకు నీవు వెళ్ళు" లేక "నీ కొరకు నీవు వెళ్ళు" అనే భావమును కలిగియున్నది. అబ్రాము బబులోను నుండి వెళ్ళి పోవడము తన కుటుంబము మీద మరియు తన పరిసరాల మీద ప్రభావము చూపించెను. బబులోనుకు సంబంధించిన గతము తన జీవితములో ఏమాత్రము లేకుండా, అంతా విడిచి పెట్టి "తనకు తాను"గా అబ్రాము వెళ్ళవలసి యున్నది.

దేవుడు చూపించే "భూమి మీదకు" లేక ఒక దేశములోనికి వెళ్ళడమనగా అతడు తన వెనుక విడిచి పెట్టుటలో ఉన్న లక్ష్యము కనిపిస్తున్నది. ఇదే భాషను అబ్రాము తన కుమారుడైన ఇస్సాకును దహనబలిగా అర్పించవలసి వచ్చినపుడు కూడా వాడబడినది. (ఆది 22:2) ఆ సమయములో మోరియా పర్వతము మీద ఇస్సాకును దహన బలిగా అర్పించవలసియున్నది మరియు అక్కడే యెరూషలేము మందిరము నిర్మింపబడవలసియున్నది (2 దినవృ 3:1) దేవుడు చేసిన వాగ్దానము కేవలం ఒక భౌతికమైన పుట్టిన ఊరును అనుగ్రహించుటకు మాత్రమే కాకుండా లోకమునకు అవసరమైన రక్షణను అనుగ్రహించుటకు

ఏర్పాటు చేయబడిన ప్రణాళికయైయున్నది. ఇదే భావమును దేవుడు దేశములకు దీవెనలను తన వాగ్దానము ద్వారా తెలియపర్చెను (ఆది 12:2,3). క్రియాపదము "బరఖ్" "దీవించు" అనే భావముగల మాట ఈ వాక్యాలలో 5సార్లు కనిపించుచున్నది. విశ్వవ్యాపితమైన ఈ దీవెన ప్రజలకు అబ్రాము యొక్క "సంతానము ద్వారా" కలుగబోవుచున్నది. (ఆది 22:18, 26:4; 28:14) ఇక్కడ పేర్కొనబడిన "సంతానము" అనే పదము చివరికి యేసుక్రీస్తునందు నెరవేరనైయున్నది (అపో.కా. 3:25).

**దేవుడు నిన్ను ఏమైనా నీ వెనుక విడిచి పెట్టుమని పిలుచుచున్నాడా? దేవుని పిలుపును అంగీకరించుటకు నీ జీవితములో పెనవేసు కొనియున్న ఏ భాగమునునీవు వదులు కొనబోవుచున్నావు?**

సోమవారం మే 2

## ఐగుప్తు యొక్కశోధన

**ఆది 12:10-20 చదువుడి. ఐగుప్తునకు వెళ్ళుటకు వాగ్దాన భూమిని అబ్రాము ఎందుకు విడిచి పెట్టెను? అబ్రాముతో పోల్చితే ఫరో ఏవిధంగా ప్రవర్తించాడు?**

.........................................................................................

వాగ్దాన భూమిలోనికి కొద్దికాలము క్రితమే వచ్చిన అబ్రాము "అప్పుడు ఆ దేశములో కరవు వచ్చెను గనుక" (ఆది 12:10). అతడు ఐగుప్తు దేశమునకు వెళ్లిపోవాలని నిశ్చయించుకొనెను. పురాతన ఐగుప్తు గ్రంథాలలో కరవు ఏర్పడిన సందర్భాలలో కానాను నుండి ఐగుప్తు దేశమునకు వలస వెళ్ళుట సామాన్యముగా జరుగుచున్న విషయముగా వ్రాయబడియున్నది. "మిరికరి" అనే ఐగుప్తు బోధలలో మధ్య రాజ్య భాగములో (2060-1700 క్రీ॥ పూ) కరవు ఏర్పడినపుడు వలస వెళ్ళుచున్న కానాను ప్రజలను "దయనీయస్థితిలో ఉన్న ఆసియా వాసులు అని వివరిస్తూ, వారు చాలా దరిద్రులు, నీరు కూడా దొరకని ప్రజలు, ఒక్కచోట స్థిరముగా నివాసము చేయని ప్రజలు, ఆహారము వారి కాళ్ళ ముందుకు త్రోయును" మిరియమ్ లిబిథియమ్, పురాతన ఐగుప్తు సాహిత్యము, సంపుటి 1; పురాతన మరియు మధ్య రాజ్యములు; (బర్కిలి స్పి: కాలిఫోర్నియా విశ్వవిద్యాలయము ప్రెస్ 1973), పుటలు 103,104.

పురాతన ఇశ్రాయేలునకు ఐగుప్తు శోధన ఒక సమస్యగా మారినది. (సంఖ్యా 14:3; యిర్మియా 2:18) ఆవిధయుగా ఐగుప్తు అనగా దేవునికి బదులు మానవులు తోటి మానవులను నమ్ముదురు అనుటకు చిన్నముగా మారింది. (2రాజులు 18:21; యెష 36:6,9) అనుదినము నీటిని ప్రజలకు సరఫరా చేయుటను చూస్తేంటే అక్కడ భూభాగము ప్రతివాని నేత్రములకు కనిపిస్తుంది కాబట్టి వారికి విశ్వాసము యొక్క అవసరము కనబడలేదు. కరవులలో పీడింపబడుచున్న భూమితో పోల్చుకుంటే అబ్రాముతో దేవుడు చెప్పినది కూడా, ఐగుప్తు దేశము ఒక మంచి స్థలముగా పేరుగాంచినది.

దేవుడు పిలువగా "ఊరు" అనే ప్రాంతమును విడిచిపెట్టిన అబ్రాము వేరు, ఇప్పుడు కానానును విడిచి పెడుతున్న అబ్రాము వేరుగా కనిపిస్తున్నాడు. ఇంతకు పూర్వము అబ్రాము అంటే విశ్వాసముగల ఒక మనిషిగా కనిపించాడు. ఇపుడైతే అబ్రాము తనంతట తాను, తన చిత్త ప్రకారము వాగ్దాన భూమిని విడిచిపెడుతున్నాడు. అబ్రాము దేవుని మీద

ఆధారపడేవాడు ఇంతుకు పూర్వము. ఇప్పుడైతే తంత్రములతోను మరియు నీతి నియమాలు లేని రాజకీయవేత్తగాను, తానే అన్నిటిని చూచుకొనవలసినవాడుగా ప్రవర్తించుచున్నాడు. అబ్రాము ఐగుప్తు దేశములో నివాసమున్నపుడు అతడు ఇతర మానవుల వంటి వాడుగా తనను తాను చూపించుకున్నాడు. శారాయి తన భార్య కాదని దాచి పెట్టిన విషయము, దైవ సన్నిధి అతడిని కాపాడుచున్నదనే భావమును విడిచిపెట్టి అతనిలో దేవుని యెడల అపనమ్మకము ఏర్పడినది. ఎంతో గంభీరమైన విశ్వాసము కలిగిన ఆ వ్యక్తి, ధైర్యసాహసములు కలిగిన వ్యక్తి జీవితములో ఎంతో ఉన్నతమైన వానిగా గుర్తింపు పొందిన వ్యక్తి ఇప్పుడు దేవుని యెడల అపనమ్మకమును కనుపర్చుచున్నాడు".–ఎలెన్ జివైట్ పితరులు మరియు ప్రవక్తలు, పుట 130.

ఇక్కడ మనము చూస్తున్నది దేవుని మనుష్యుడైన ఒక గొప్ప వ్యక్తి కూడా పొరపాట్లు చేయవచ్చును మరియు అటువంటి వారిని సహితము దేవుడు విడిచి పెట్టడు అనే విషయాన్ని మనము చూస్తున్నాము. నూతన నిబంధన అబ్రాహామును గూర్చి మాట్లాడునపుడు ఆయన కృప ద్వారా రక్షణ కలుగుననుటకు మాదిరిగా ఉన్నాడు. అనగా అది దేవుని యొక్క కృపను బట్టియే అని అర్ధమగుచున్నది. నిజముగా అది దేవుని యొక్క కృప కాని యెడల అబ్రహాము కూడ మనందరి వలెనే నిరీక్షణలేని వాడుగా మిగిలిపోయేవాడు.

**విశ్వాసులైన క్రైస్తవులు కూడా, సక్రమమైన మార్గమును విడిచి తప్పుడు మార్గములో నడుచుట ఎంత సులభమో అనే విషయములో ఈ వృత్తాంతము మనకేమి బోధిస్తుంది? అవిధేయత చూపుట ఏ పరిస్థితిలోను ఒక మంచి నిర్ణయము ఎందువలన కాదు?**

## మంగళవారం — మే 3

## అబ్రాము మరియు లోతు

**ఆది 13:1–18 చదువుడి. ఒక మనిషికి ప్రవర్తన ఎంత ప్రాముఖ్యమో అనెడి విషయాన్ని గూర్చి ఈ వృత్తాంతము ఏమి బోధిస్తుంది?**

........................................................................................................

అబ్రాము తాను ఐగుప్తు దేశమునకు వెళ్ళిన యాత్ర నిష్ఫలమని గుర్తించినవాడై అతడు ఎక్కడ నుండి వెళ్ళాడో అక్కడికి మరలా తిరిగి వచ్చాడు. అతనితో దేవుని యొక్క చరిత్ర పునఃప్రారంభమైంది. ఆ చరిత్ర ముందుగా వాగ్దాన భూమికి అతడు వెళ్ళినపుడు ఆరంభమైనది. ఆ యాత్రలో మొదటి మజిలీ బేతేలు యొద్ద దిగాడు. (ఆది 13:13) ఆ ప్రాంతమునకు వెళ్ళిన మొదటి యాత్రలో (ఆది 12:3–6) వలెనే అబ్రాము మారుమనసు పొంది పూర్వపు మనిషిగా తిరిగి వచ్చాడు. విశ్వాసము గల వ్యక్తి అబ్రాము.

అబ్రాము దేవునితో తిరిగి సంబంధము ఏర్పాటు చేసుకొనుట ద్వారా ప్రజలతో ఆయన బాంధవ్యము వృద్ధి చెందియున్నది. లోతు సమస్యను ఎదుర్కొనుచున్నపుడు అబ్రాము కలుగజేసుకొని ఆ భూ సమస్యను పరిష్కరించాడు. తన తమ్ముని కుమారుడైన లోతుతో ఏర్పడిన సమస్యవిషయమై అబ్రామే ముందుకు వచ్చి శాంతియుత పరిష్కారమును సూచించి లోతునే ముందుగా అతనికి ఏ భూభాగము కావలెనో తీసుకొనుమని, దానిని ఎన్నుకునే అవకాశమును అతనికే ముందుగా ఇచ్చాడు (ఆది 13:9,10) ఆవిధముగా ఉదార స్వభావమును, దయను చూపించుట ద్వారా అబ్రాము ఎట్టివాడో తనను తాను చూపించుకున్నాడు.

లోతు సులభమైన విధముగా పనులు సాగిపోయే భూభాగాన్ని అనగా అది మంచినేల మరియు నీరు లభించే ప్రాంతమును తన కొరకు ఎంచుకున్నాడు (ఆది 13:10,11) లోతు తన భవిష్యత్తులో ఎదుర్కొనబోవు దుర్మార్గపు పొరుగు వారిని కూడా లెక్క చేయకుండా ఆ భూభాగమును ఎంచుకొనుట ద్వారా అతడు ఎంత స్వార్ధపరుడో అర్ధమవుతుంది (ఆది 13:13) అతడు ఎన్నిక చేసుకొనిన దానిని బట్టి అతని యొక్క స్వభావము బయటపడింది. "తన కొరకే" అనే పదజాలము జలప్రళయమునకు ముందున్న జనులు వారు మనసుకు నచ్చినవారిని ఎంచుకొని వివాహము చేసుకున్నట్లు ఇక్కడ లోతు కూడా తన మనసుకు నచ్చిన భూమిని ఎన్నిక చేసుకొనెను (ఆది 6:2). శ్రమలను ఎదుర్కొన్నాడు.

లోతు తీసుకున్న నిర్ణయానికి విరుద్ధముగా అబ్రాము విశ్వాసముతో ముందుకుసాగిపోయాడు. అబ్రాము భూమిని ఎన్నిక చేసుకోలేదు. అతనికి దేవుడు తన కృప చొప్పున భూమిని అనుగ్రహించెను. లోతువలె కాకుండా దేవుని నడుపుదల చొప్పున అబ్రాము భూమిని చూచెను (ఆది 13:14). అబ్రాము లోతుతో విడిపోయిన తరువాత మాత్రమే దేవుడు మరొకసారి అబ్రాముతో మాట్లాడెను (ఆది 13:14) అబ్రాము తన స్వగ్రామమైన "ఊరు"ను విడిచి వచ్చిన తరువాత అబ్రాముతో దేవుడు మాట్లాడినట్లు మొదటి సారిగా బైబిలులో లిఖించబడినది.

"లోతు అబ్రామును విడిచిపోయిన తరువాత యెహోవా –ఇదిగో నీకన్ను లెత్తి నీవు ఉన్న చోట నుండి ఉత్తరపు తట్టు దక్షిణపు తట్టు తూర్పు తట్టు పడమర తట్టును చూడుము. ఎందుకనగా నీవు చూచుచున్న యీ దేశమంతటిని నీకును నీ సంతానమునకును సదాకాలము ఇచ్చెదను (ఆది 13:14,15) అటు తరువాత దేవుడు అబ్రామును పిలిచి ఈ భూమి నీవు ఉపయోగించుకొనుటకు నీకు అనుగ్రహించబడినది. అందుచేత నీవు ఆ భూమిలో "నడువుము" అని చెప్పెను.

"నీవు లేచి యీ దేశము యొక్క పొడుగున వెడల్పున దానిలో సంచరించుము. అది నీకిచ్చెనని అబ్రాముతో చెప్పెను" (ఆది 13:17).

అబ్రామునకు ఆ భూమిని దేవుడు ఒక వరముగా, ఒక కృపావరముగా అనుగ్రహించియున్నందున అబ్రాము దానిని విశ్వాసముతో అంగీకరించి, ఆ విశ్వాసము నుండి విధేయతకు నడిపింపబడవలెను. దేవుడు అబ్రామునకు చేసిన వాగ్దానములన్నియు ఇక్కడ నెరవేరబోవుచున్నవి (ఆది 13:14–17) కూడా చూడుడి.

**ఇతరులు మన యెడల దయ మరియు ఉదారతలు చూపించకపోయినను ఆ సుగుణాలను ఇతరులకు చూపించునట్లు ఏవిధంగా నేర్చుకొనగలము?**

బుధవారం **మే 4**

## బాబెలుతో కలిసిపోవుట

**ఆది 14:1–17 చదువుడి. వాగ్దాన భూమిని ఒక వరముగా ఇవ్వబడిన తరువాత సంభవించిన యుద్ధము యొక్క ప్రాధాన్యత ఏమిటి? అబ్రామును గూర్చి ఈ వృత్తాంతము మనకు ఏమి బోధించుచున్న?**

పరిశుద్ధ లేఖనములలో యుద్ధమును గూర్చి వివరించుట ఇది మొదటిసారి (ఆది 14:2) ఇక్కడ మెసొపొటేమియా మరియు పర్షియా దేశముతో సహా నాలుగు సైన్యములు కలిపి 5 కానానీయుల సైన్యములతో అనగా సొదొమ, గొమొఱ్ఱా రాజులతో కలిపి (ఆది

14:8) ఒక పెద్ద యుద్ధము సంభవించినది (ఆది 14:9) బబులోనీయులకు వ్యతిరేకముగా కానాను ప్రజలు తిరుగుబాటు చేయుట వలన సైన్యములతో పోరాటము జరుగవలసి వచ్చెను (ఆది 14:4,5). ఈ వృత్తాంతమంతయు ప్రత్యేకించబడిన ఒక చరిత్రాత్మకమైన యుద్ధమును సూచించుచుండగా, ఆ కాల పరిస్థితులనుబట్టి అప్పటి ప్రపంచ వ్యాప్తముగా జరిగిన ఆ యుద్ధము అబ్రామునకు దేవుడు ఒక వరముగా వాగ్దాన భూమిని ఇచ్చిన సమయములో ఆ యుద్ధము జరుగుట ఒక ప్రత్యేక సంఘటనగా పేర్కొనబడినది.

కానాను దేశము నుండి అనేక రకాలైన ప్రజలు యుద్ధములో పాల్గొనుటకు కారణము దేవుడు అబ్రామునకు గాను కానుకగా ఇచ్చిన భూమిపై అధికారమును సంపాదించాలనే ఉద్దేశము అంతమంది వివిధ జాతుల ప్రజలు యుద్ధము చేయుచుండగా ఆ భూమికి నిజమైన యజమానియైన అబ్రాము మాత్రము ముందుగా ఆ యుద్ధమునకు వెలుపల ఉండిపోవుటకు కారణమేమిటంటే, ఆ భూమిని అబ్రాము యుద్ధము చేసి సంపాదించినది కాదు లేక రాజకీయమైన సంప్రదింపుల ద్వారా పొందినది కాదు. అది అబ్రామునకు దేవుడు వరముగా ఇచ్చిన భూమియైయున్నది. అందుచేత తటస్థముగా అబ్రాము ఉండిపోయాడు. అయితే అదే సమయములో తన సోదరుని కుమారుడైన లోతు యొక్క భూభాగమును ఆక్రమించుకోవాలని ఆ యుద్ధములో భాగముగా, దాడి జరుగుచున్న సమయములో లోతును బంధీగా తీసుకుని వెళ్ళిపోయిన సందర్భములో అబ్రాము ఆ యుద్ధములో కలుగజేసుకుని లోతును ఆ శత్రు రాజులచేతిలో నుండి విడుదల చేసుకొని తిరిగి వచ్చెను (ఆది 14:12,13).

"అబ్రాహాము మమ్రే యొద్ద ఏలోను వనములో సమాధానముతో జీవించుచుండగా, అక్కడ సంభవించిన యుద్ధములో తన సహోదరుని కుమారునికి ఆపద సంభవించినదనెడి వార్త ఒక దాసుని ద్వారా తెలుసుకొని అప్పుడు లోతు తన యెడల చూపించిన కృతఘ్నత భావమును తన మనస్సులో పెట్టుకొనకుండా అబ్రాము లోతు యెడల ఉన్న తన ప్రేమను బట్టి అతనిని మరియు అతని కుటుంబమునంతటిని కాపాడుటకై దేవుని యొద్ద నుండి సలహాను ముందుగా కోరి అటు తరువాత శత్రువులతో యుద్ధము చేసి లోతును విడిపించెను" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 135.

అయితే అబ్రాము అక్కడ ఒక సైన్యముగా అనేక దేశముల రాజులు కలిసిపోయి యుద్ధము చేయుచుండగా ఎక్కడైతే లోతును బంధించి తన ఆస్తినంతటిని కొల్లగొట్టుకొని పోయిరో ఆ బృందము మీదనే రాత్రికి రాత్రి యుద్ధము చేసి లోతును మరియు తన కుటుంబీకులందరిని రక్షించెను. ఆ విధంగా దేవునియందు విశ్వాసము కలిగిన అబ్రాము, సమయమొచ్చినపుడు తన ధైర్యసాహసములను, నేర్పరితనమును ప్రదర్శించెను. ఆ ప్రాంతములో అబ్రాము యొక్క పేరు ప్రతిష్టలు వృద్ధి చెందినవి. అతడు ఎటువంటి వ్యక్తియై ఉన్నాడో ఆ ప్రాంత ప్రజలు ఆయనను చూచి తెలుసుకున్నారు. అబ్రాము సేవించుచున్న నిజదేవుని గూర్చి అన్యరాజులు మరియు ప్రజలు నేర్చుకొని యున్నారు.

**ఇతరులపై మన క్రియలు ఎటువంటి ప్రభావమును చూపిస్తున్నవి? మన క్రియల ద్వారా మన విశ్వాసమును గూర్చి ఎటువంటి వర్తమానమును ఇతరులకు అందించుచున్నాము?**

గురువారం మే 5

## మెల్కీసెదెకునకు చెల్లించిన దశమ భాగము

**ఆది 14:18-24; హెబ్రీ 7:1-12** చదువుడి. మెల్కీసెదెకు ఎవరు? ఎక్కడ నుండి

వచ్చెనో తెలియని ఆ యాజకునికి అబ్రాము దశమ భాగము ఎందుకు చెల్లించెను?

..........................................................................................

ఆకస్మికముగా రహస్యముగా కనిపించిన మెల్కిసెదెకు ఈ సందర్భమునకు చెందినవాడే. అబ్రామును కానాను దేశపు రాజులు వందనములు తెల్పిన తరువాత ఇప్పుడు అబ్రాము ఈ యాజకునికి దశమ భాగము చెల్లించి అబ్రాము తన వందనాలు తెలియజేయుచున్నాడు.

మెల్కిసెదెకు షాలేము పట్టణము నుండి వచ్చాడు. షాలేము అనగా "పీస్" సమాధానము అని అర్థము. ఒక యుద్ధము జరిగిన తరువాత సమాధానము కలిగినదని చెప్పే వర్తమానము చాలా ప్రాముఖ్యమైనది.

మెల్కిసెదెకు అనే పేరులో "సెదెకు" "న్యాయము" అనే భావము. సొదొమ రాజైన 'బెరా' 'దుర్మార్గములో' అనే భావము గొమొఱ్ఱా రాజైన 'బిర్షా' 'దుష్టత్వము' అనే భావము బహుశః వారి యొక్క ఇంటి పేర్లుగా ప్రసిద్ధిగాంచియుండవచ్చు (ఆది 14:2)

కానాను రాజుల యొక్క తీవ్రమైన దౌర్జన్యము చోటు చేసుకొనిన తరువాత మెల్కిసెదెకు కనిపిస్తాడు. ఈ వాక్యాలు బైబిలులో మొదటగా "యాజకుడు" అనే పదము వ్రాయబడినట్లు కనిపిస్తుంది (ఆది 14:18). "మెల్కిసెదెకు" సర్వోన్నతునికి (ఆది 14:8) అబ్రాము అతనిని యాజకునిగా పిలిచెను (ఆది 14:22) అయితే మెల్కీసెదెకును క్రీస్తుతో పోల్చి చూడకూడదు. ఆ కాలములో అతడు మెల్కిసెదకు ప్రజల మధ్యలో దేవునికి ప్రతినిధిగా అబ్రాము అతనిని చూచెను – ఎలెన్ జి వైట్, వ్యాఖ్యానము, ఎస్‌డిఎ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 1, (పి.పి. 1092, 1093).

మెల్కిసెదెకు ఒక యాజకునిగా కనిపిస్తాడు. అతడు రొట్టె ద్రాక్షారసమును అందించుచున్నాడు. అనగా తాజాగా తయారు చేసిన ద్రాక్షారసమని అర్థము (ద్వితి 7:13; 1దినవృ 31:5) మరల అదే విషయము దశమ భాగము చెల్లించే విషయములో కనిపిస్తుంది (ద్వితి 14:23) అంత మాత్రమే కాకుండా అతడు అబ్రామునకు దీవెనలను అనుగ్రహించెను (ఆది 14:19).

అబ్రాము అతనికి అన్ని విషయాలలో దశమ భాగము చెల్లించెను (ఆది 14:20) అది సృష్టికర్తయైన దేవునికి చెల్లించునట్లు చేసెను "భూమ్యాకాశములు కలిగినవాడు" (ఆది 14:19) అనే ఈ హోదా సృష్టికార్యమునకు ఉదాహరణగా ఉన్నది (ఆది1:1) అక్కడే "భూమ్యాకాశములు" అనే పదసముదాయము వాడబడెను. దాని ప్రకారము "సమస్తము" మీద కృతజ్ఞత చూపెను. అనగా సృష్టికర్తయెడల తన భావము వ్యక్తపరచినట్లు కనిపిస్తుంది (హెబ్రీ 7:2–6ను ఆది 28:22 పోల్చుడి. దశమ భాగమును దేవునిని ఆరాధించేవాడు, దేవునికి వరముగా ఆయనకు చెల్లించుట కాదు గాని అతడు దేవుని యొద్ద నుండి పొందిన వరముగా గుర్తింపబడినది. దేవుడే మనకు సమస్తమును అనుగ్రహించువాడు కాబట్టి ఆయనే మనకు తిరిగి చెల్లించుటకు దశమ భాగము కూడా అనుగ్రహించాడు.

**దశమ భాగమును చెల్లించుట ఎందువలన విశ్వాసమునకు గుర్తుగా ఉంది?**

## శుక్రవారం మే 6

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలులోని "అబ్రహాము కానానులో" పుటలు 134–136 చదువుడి.

క్రీస్తు సంఘము ఒక ఆశీర్వాదకరముగా ఉన్నది. దానిలోని సభ్యులు ఇతరులకు ఆశీర్వాదకరముగా ఉండునట్లు వారు ఆశీర్వదింపబడుదురు. ఒక సంఘముగా దేవుడు

లోకములోని అందరి యెదుట ఎన్నుకొని ఆయన కుమారులుగాను, కుమార్తెలుగాను దత్తత తీసుకుని యున్నాడు. వారు తిరిగి లోకానికి దేవుని బయలుపర్చు నిమిత్తము వారిని నియమించుకొనెను. దేవుడు అబ్రహామును ఎన్నిక చేసుకున్నప్పుడు కాదు గాని ప్రత్యేకమైన స్నేహితుడుగా ఆయనతో ఉంటాడని కాదు గాని దేశ ప్రజల మీద దేవుడిచ్చే విలువైన ఆధిక్యతలను అందించుటకు అతడొక మాధ్యమముగా ఉంటాడని దేవుని ఉద్దేశమైయుంది. అతని ద్వారా మానవులు దేవుని దీవెనలు పొందుకుంటారనియు నీతి విషయమై అంధకారంలో ఉన్న వారికి వెలుగును ప్రసరించునట్లుగా ఉంటాడనే ఉద్దేశముతో దేవుడు అబ్రహామును ఎన్నిక చేసుకొనెను.

దేవుడు వెలుగుతోను, సత్యముతోను తన బిడ్డలను ఎప్పుడు దీవించినను వారి మట్టుకే నిత్యజీవమనే వరము కలిగియుండుట కాదు గాని వారి చుట్టూ ఉన్న వారు కూడా ఆత్మీయముగా వెలిగింపబడుదురనే ఉద్దేశము అందులో ఉంది. "మీరు లోకమునకు ఉప్పై ఉన్నారని చెప్పెను. దేవుడు తన బిడ్డలను ఉప్పుగా చేసినప్పుడు వారి మట్టుకే భద్రపర్చబడుటకు ఉపయోగపడక ఇతరులు కూడా భద్రపరచబడునట్లు వారి ప్రతినిధులుగా ఉండాలని ఆయన ఉద్దేశమైయున్నది.

దేవుని భవనము యొక్క నిర్మాణములో ప్రకాశమానముగా ఉన్న సజీవరాళ్ళుగా ఉన్నారా? మనలను అదుపు చేయు అధికారము దానికి మన మీద లేకపోయిన యెడల మనకు నిజమైన మతమున్నట్లు కాదు. మన జీవితములోని ప్రతి విషయమునందు ఆ వెలుగు యొక్క ప్రభావము ప్రసరించవలసియున్నది. మనలను మార్పు చేయగల క్రీస్తు యొక్క కృప మన హృదయాల మీద పనిచేయును గాక. మన జీవితములో స్వార్ధమునకు చోటు లేకుండా యేసును కలిగియుండాలి"–ఎలెన్ జి వైట్, క్రీస్తును ప్రతిబింబించుట, పుట 205.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. అబ్రాము దీవించబడినట్లు "నేను నిన్ను దీవించెదను. నీవు ఇతరులకు దీవెనకరముగా ఉండునట్లు (ఆది 12:12) దీవించబడుట అనగా అర్ధమేమి? అబ్రాము ఏ దేవునినైతే సేవించాడో మనము కూడా అదే దేవునిని సేవించుచున్నాము. మనము ఇతరులకు ఏవిధముగా దీవెనకరముగా ఉండగలము?
2. అబ్రాము తన భార్యను తన సోదరి అని సగము అబద్దమును చెప్పుటలో తప్పు ఏమిటి? అబద్దమాడుతూ కూడా కొంత నిజము చెప్పుట ఎందువలన తప్పు?
3. ఆది 14:21–23 చదువుడి. సొదొమ రాజు అబ్రామునకు ఇస్తానని చెప్పిన దానికి అబ్రాము ఏవిధముగా స్పందించాడు? అతడు ఆ విధంగా ఎందుకు స్పందించాడు? ఈ వృత్తాంతమునుండి మనము నేర్చుకొనే గుణపాఠమేమిటి?

❖❖❖